News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in
CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in
సంపుటి : 05 | సంచిక :69 | ఖమ్మం | శుక్రవారం, ఏప్రిల్ 24, 2026 | CK NEWS | పేజీలు : 08
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఆర్టీసీతో చర్చలకు రెడీ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది. అజెండాలో ఆర్టీసీ సమ్మె కీలక అంశంగా చర్చించినట్లు కేబినెట్ భేటీ అనంతరం మంత్రులు తెలిపారు. శుక్రవారం (ఏప్రిల్ 24) ఆర్టీసీ కార్మికులతో చర్చ జరపాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోలో చర్చలు ఉంటాయన్నారు.

**మంత్రి పొన్నం కామెంట్స్:**

యూనియన్ నేతలతో చర్చలు జరపాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది.
2014 నుంచి 2023 వరకు ఉన్న పరిస్థితి.. ఇప్పుడు ఉన్న పరిస్థితుల గురించి ఆలోచించాలి.
పీఆర్సీ కావొచ్చు.. విలీనం కావొచ్చు.. ఇది అధికారుల కమిటీ చెప్పాల్సి ఉంది.
కార్మికులు ఎవరూ తొందర పడొద్దు..
కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా ఉంది.
ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల వలన ఎలాంటి ఉద్యోగాలు తీసేసే ప్రసక్తే లేదు.

**మంత్రి శ్రీధర్ బాబు కామెంట్స్:**

కేబినెట్ లో ఆర్టీసీ సమ్మె గురించి చర్చించాం
కార్మికులు సంయమనం పాటించాలి
వెంటనే చర్చలకు ముందుకు రావాలి
తెలంగాణ రాష్ట్రం సాధించడంలో మీది పెద్ద పాత్ర..
ఇది మీ ప్రభుత్వం.. సమస్యలు పరిష్కరిస్తాం
కార్మికులు.. మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దు
క్షణికావేశంతో ఫ్యామిలీలను రోడ్డున పడేయొద్దు
కార్మికులు ఎలాంటి
తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు
చర్చలకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం

**మంత్రి దామోదర:**

మా ప్రభుత్వానికి కమిట్ మెంట్ ఉంది
కేబినెట్ అజెండాలో మీ అంశం ఉంది.
ఏ సమస్య అయినా చర్చల ద్వారానే పరిష్కారం
కేబినెట్ మొత్తం విజ్ఞప్తి చేస్తోంది
కార్మికులు చర్చలకు రావాలి
డిప్యూటీ సీఎం నేతృత్వంలో చర్చలుంటాయి

# తెలంగాణ ఆర్టీసీ సమ్మెలో విషాదం: డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి

- నర్సంపేట డిపో వద్ద మధ్యాహ్నం ఆత్మహత్యాయత్నం
- నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి
- రెండో రోజుకు చేరుకున్న ఆర్టీసీ సమ్మె
- నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శంకర్ గౌడ్
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం లేదంటూ నిప్పంటించుకున్న డ్రైవర్



వరంగల్ జిల్లా నర్సంపేటలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన RTC డ్రైవర్ శంకర్ గౌడ్ చనిపోయాడు. ఆర్టీసీ సమ్మెలో పాల్గొన్న శంకర్ గౌడ్ గురువారం (ఏప్రిల్ 23) ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. దీంతో అక్కడే ఉన్న సిబ్బంది మంటలు ఆర్పివేసి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ తరలించారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి నుంచి హైదరాబాద్ కు తరలిస్తుండగా చనిపోయాడు. నర్సంపేట టౌన్‌కు చెందిన కోల శంకర్‌గౌడ్ (56) నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా గత కొన్నేళ్లుగా పనిచేస్తున్నాడు. రెండు రోజులు గా జరుగుతున్న సమ్మెలో పాల్గొన్న ఆయన గేట్ దగ్గర ధర్నాలో పాల్గొన్నాడు. మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో డిపోకు ఎదురుగానే ఉన్న బస్టాండ్ ప్రాంగణంలోకి వచ్చి ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. శంకర్ గౌడ్ ను హుటాహుటీన వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి హైద్రాబాద్‌కు ప్రత్యేక
అంబులెన్స్‌లో తరలించారు. నిమ్స్? ఆసుపత్రికి తరలించే లోపే కర్మన్‌ఘాట్ వద్ద చనిపోయాడు. డెడెబాడీని కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ అపోలో ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ శంకర్ మృతితో వరంగల్ జిల్లా వ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య అంగవైకల్యంతో బాధపడుతూ ఉంది.

# తెలంగాణ రాష్ట్ర పండుగగా వాసవీ మాత జయంతి... ఉత్తర్వులు జారీ



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీ వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించింది. ఇకపై ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ లాంఛనాలతో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న వాసవీ జయంతి రానుండటంతో, ఆ రోజున ఉత్సవాలు జరపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు బుధవారం +.నా. వీం. చీశీ. 67ను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వాసవీ మాత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఉత్సవాల నిర్వహణ బాధ్యతలను యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖకు నోడల్ ఏజెన్సీగా అప్పగించారు. వేడుకలకు అవసరమైన నిధులను ఆ శాఖ బడ్జెట్ నుంచే కేటాయించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వాసవీ మాత జయంతి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరగనున్నాయి.

# కాళేశ్వరంపై సీఎం ఆధ్వర్యంలో సీబీఐ డైరెక్టర్‌ను కలుస్తాం





కాళేశ్వరం ప్రాజెక్టు విచారణపై త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీబీఐ డైరెక్టర్ ను కలుస్తామని చెప్పారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. విచారణ జరపాలని స్వయంగా కోరుతామని తెలిపారు.
9 నెలలు గడిచినా సీబీఐ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. 2026 ఏప్రిల్ 23న జరిగిన కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై చర్చించినట్లు తెలిపారు.
కాళేశ్వరం కూలిపోవడానికి వీళ్లు కారణం కాదని హైకోర్టు చెప్పలేదన్నారు మంత్రి. కమిషన్ ఏర్పాటును హైకోర్టు ఎక్కడా తప్పుపట్టలేదన్నారు. కమిషన్ ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధం కాదని హైకోర్టు చెప్పినట్లు గుర్తు చేశారు. రిపోర్టు ఆధారంగా వీళ్లపై చర్యలు తీసుకోవద్దని మాత్రమే కోర్టు చెప్పిందని తెలిపారు.
బీఆర్ఎస్ ఎందుకు సంబరాలు చేసుకుంటుందో అర్థం కావడం లేదని విస్మయం వ్యక్తం చేశారు ఉత్తమ్. చిన్న విషయాన్ని కూడా తెలుసుకోకుండా సంబరాలా అని ప్రశ్నించారు. లీగల్ ఎక్స్ పర్ట్స్ తో భేటీ అయ్యాక తదుపరి చర్యలుంటాయన్నారు. కమిషన్ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోమని ముందే చెప్పినట్లు గుర్తు చేశారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి రాహుల్ గాంధీకి వివరించా



రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి రాహుల్ గాంధీకి వివరించినట్లు చెప్పారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. 2026 ఏప్రిల్ 23న ఢిల్లీలోని 10 జన్ పథ్ లో రాహుల్ గాంధీతో సమావేశం అయిన మహేష్? కుమార్ గౌడ్.. రాష్ట్రంలో జరుగుతున్న తాజా పరిణామాలపై చర్చించారు. రాష్ట్రంలో కుల గణన జరిపి సమగ్ర అధికారిక సమాచారాన్ని ప్రకటించినట్లు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కి వివరించారు. దాదాపు15 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి రాహుల్ గాంధీకి టీపీసీసీ వివరించారు. రాష్ట్రంలో పార్టీ పరంగా జరుగుతున్న ఆర్గనైజేషన్ కార్యక్రమాలను స్పష్టంగా వివరించారు. డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు, బీఎల్‌ఏల నియామకాలు, అనుబంధ సంఘాల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో రాహుల్ గాంధీకి వివరించారు. ఏఐసీసీ జాతీయ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని హైదరాబాద్?లో నిర్వహించేలా చూడాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కోరారు టీపీసీసీ చీఫ్? మహేష్? కుమార్ గౌడ్. అదే విధంగా మహిళా రిజర్వేషన్ల బిల్లులో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని జోడించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తులపై రాహుల్ సానుకూలంగా స్పందించినట్లు మహేష్? కుమార్ గౌడ్ తెలిపారు.

# హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వర్ష సూచన: వాతావరణ శాఖ




హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్రంలో భానుడు భగభగమంటున్నాడు. మధ్యాహ్నం వరకు ఎండలు మండిపోగా, ఆ తర్వాత ఆకాశం మేఘావృతమైంది. ఈ క్రమంలో వాతావరణ శాఖ ప్రకటన చేసింది.
హైదరాబాద్, కామారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రానున్న రెండు, మూడు గంటల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములతో కూడిన వర్షాలు కురవొచ్చని తెలిపింది.
తెలంగాణలో ద్రోణి, క్యుములోనింబస్ మేఘాల ప్రభావం నెలకొందని వాతావరణశాఖ తెలిపింది. శుక్రవారం నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది.

# ఆర్టీసీ ని ప్రయివేట్ పరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు... బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్
ఆర్టీసీ ని ప్రయివేట్ పరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. గురువారం నాడు రాణిగంజ్ డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులదధర్నాలో అయన పాల్గొని సమ్మెకు మద్దతు ప్రకటించారు. తలసాని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన హామీలనే ఆర్టీసీ ఉద్యోగులు అమలు చేయాలని కోరుతున్నారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టీసీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. 92సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఆర్టీసీ మనుగడకు ప్రభుత్వం ముప్పు తలపెడుతుంది. ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల శ్రమ, కృషి వెలకట్టలేనిది. ఎలెక్ట్రికల్ బస్సులను తీసుకొచ్చి ఆర్టీసీ ఉద్యోగులను రోడ్డున పడేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు.ఎలెక్ట్రికల్ బస్సులు ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతోనే నడపాలి. డిమాండ్ లు అమలయ్యే వరకు ఆర్టీసీ ఉద్యోగులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. బి ఆర్ ఎస్ నేతల ప్రోద్బలంతో నే ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని మంత్రులు మాట్లాడుతున్నారు.. సిగ్గుండాలి అలా మాట్లాడటానికి. ఎవడబ్బ జాగీరు అని డిపోలను ప్రయివేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర ఎంతో గొప్పది. ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ లు న్యాయమైనవి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్




**ఏప్రిల్ 23 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండలం చందాయిపేట్ పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాల లో గురువారం నాడు విద్యార్థులకు వారి ప్రగతి పత్రాలను ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్ అందజేశారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రగతి గురించి వివరిస్తూ మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థులందరినీ అభినందనలు తెలుపుతూ , మా పాఠశాలలో ప్రవేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులకు మంచి ప్రతిభను కనబరిచినారని, చదువుతోపాటు ఆటలలో, క్విజ్ పోటీలలో, ముందుంటున్నారని తెలిపారు, రానున్న రోజులలో చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు తమ పిల్లలను మా పాఠశాల చేర్పించవలసిందిగా కోరారు, నేటి నుండి పాఠశాలకు వేసవి సెలవులు ఉన్నాయన్నారు.

## ఘనంగా జవహర్ నగర్ లో కే.ఎల్.ఆర్ జన్మదిన వేడుకలు

బస్తీ పిల్లలతో ఇంటిల్లి పాది పండుగగా జరుపుకున్న షర్మిల కాలేష






**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**కీసర సర్కిల్, జవహర్ నగర్ జిహెచ్ఎంసి పరిధిలో గల బడుగు బలహీన వర్గాల, ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు, మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు సామాజిక స్పృహ కలిగిన మహోన్నతమైన వ్యక్తి శ్రీ కిచ్చన్న లక్ష్మారెడ్డి గారి 70 వ జన్మదిన వేడుకలను టీ కాలేష, షర్మిల దంపతులు, బస్తి పిల్లల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.జవహర్ నగర్ ముస్లిం కమిటీ కార్యదర్శి మరియు కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకులు టీ కాలేష, అతని సతీమణి షర్మిల ఆధ్వర్యంలో పిల్లలకి పండ్లు, పలహారాలు పంపిణీ చేశారు. కేక్ కట్ చేయించి, కె. ఎల్ .ఆర్ కు 70 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కె. ఎల్. ఆర్ ఆయు ఆరోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని హాజరైన పిల్లలు దేవుళ్ళతో సమానమని పిల్లల సంతోషం ఆ చిరునవ్వులు దేవుళ్ళ దీవెనలుగా గుర్తు చేసుకున్నారు ది :23-04-2026 గురువారం రోజున స్థానిక జవహర్ నగర్ జిహెచ్ఎంసి సుక్కమ్మ బస్తీలోని తమ నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. మృదు స్వభావి, స్నేహశీలి, పీడిత వర్గాల ఆశాజ్యోతి కె. ఎల్ .ఆర్ .కష్టించే వాడికే తినే హక్కు ఉంటుందనే కె.ఎల్.ఆర్ ఆలోచనకు అభిమానిగా మారానని అందుకే ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆయన పుట్టినరోజును తన కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని ఈరోజు తమ ఇంటిల్లి పాదికి పండుగ రోజు అని టీ కాలేష గుర్తు చేశారు. ఆయన రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని కోరారు. మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేటట్లు ప్రజల ఆదరణ అభిమానం వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నివాసులతోపాటు, పెద్దలు చిన్నలు పిల్లలు కుటుంబ సభ్యులలో షేక్ ముత్తుజ హైదర్, షేక్ అజ్మతుల్ హైదర్, నూర్జెన్ ఫాతిమా, సమీనా, సబ్రీన్, జుబేరియా, ఉబేద్, ధన్విక, నిషి, రేవతి, అభిషేక్, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలోమల్లు నందిని.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నేరడ గ్రామంలో జరిగిన శ్రీ సీతారామ చంద్రమూర్తి శ్రీ వేణుగోపాల స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని విక్రమార్క.

# విద్యార్థినులకు సైకిలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

జఖ న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్
వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఎస్ ఆర్ నిధులతో వనపర్తిలోని ప్రభుత్వ పాఠశాలలో 500 సైకిళ్లు మంజూరు. వాటిలో 184 సైకిలను జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు సైకిలను పంపిణీ చేశారు
ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో చదువుకుంటున్న 6000 మంది బాలికలకు త్వరలోనే సైకిల్లను వచ్చే జూన్ నెలలో ఇప్పించబోతున్నామన్నారు. బాలికలకు మరుగుదొడ్లు నిర్మించామని, చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని, వనపర్తి నియోజకవర్గం లో విద్యావ్యవస్థకు పెద్దపీటం వేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు



## నాగులవంచ హాస్టల్లో సంక్షేమ వారోత్సవాలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలుర వసతి గృహం నాగులవంచలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన లిలిప్రగతి ప్రణాళిక "లో భాగంగా సంక్షేమ వారోత్సవాలు వసతి గృహ సంక్షేమాధికారి కొత్త వెంకటేశ్వరరావు వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అధికారులు మరియు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వసతి గృహంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించినాము అదేవిధంగా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల అనర్థాలు అనే అంశంపై వ్యాసరచన పోటీ వక్తృత్వం, క్విజ్, చిత్రలేఖనం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈరోజు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి వారి సమక్షంలో విద్యార్థులకు ప్రైజులు, ప్రశంసా పాత్రలు అందించడమైనది
అదేవిధంగా విద్యార్థులకు తల్లిదండ్రులు, గురువులు, పెద్దలపట్ల గౌరవం పెంపొందించుటకు అధికారుల ఆదేశాల మేరకు తల్లిదండ్రులకు " పాద పూజా కార్యక్రమం " నిర్వహించడం మైనది ఈ సమావేశంలో వసతి గృహంలో ఆల్రౌండర్ గా నిలిచిన విద్యార్థి చిరంజీవి జి శేఖర్, ఎనిమిదవ తరగతి తల్లిదండ్రుల సమక్షంలో శాలువాతో సన్మానించనైనది అదేవిధంగా విద్యార్థులతో "ప్రతిజ్ఞ " చేయించనైనది ప్రభుత్వం కల్పిస్తున్న ఈ వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని తల్లిదండ్రులకు, గురువులకు, పెద్దలను, సంక్షేమ అధికారుల ను గౌరవిస్తూ నిజాయితీ, క్రమశిక్షణ, వినయం, స్నేహభావంతో భవిష్యత్తులో ఉన్నతంగా ఎదుగుతానని సంక్షేమ అధికారి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఏఎన్ఎంలు, వసతి గృహ సిబ్బంది వెంకటేశ్వర్లు, మహేందర్, జయసింహ, దిలీప్ పాల్గొన్నారు

## ఏన్కూరులో చలివేంద్రాన్ని ప్రారంభించిన శెట్టిపల్లి వెంకటేశ్వరావు

ప్రజలకు చల్లని సేవలు - మజ్జిగ పంపిణీ విశేషం

**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఏప్రిల్ 23 2026:** తీవ్ర ఎండల సమయంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నారాయణ్ దాస్ నాగమణి ఆశీస్సులతో నిర్వహించబడింది.ఈ చలివేంద్రాన్ని సొసైటీ మాజీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే వారికి సీట్లు పంచడం ద్వారా విశ్రాంతి సౌకర్యాలు కూడా కల్పించారు.వేసవి తీవ్రత దృష్ట్యా ప్రయాణికులు, కార్మికులు మరియు స్థానికులకు చల్లని పానీయాలు అందించడం ద్వారా ఉపశమనం కలిగించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ



చైర్మన్ భుక్య లాలూ నాయక్, మెడ ధర్మారావు, ఆవుల నర్సయ్య, చీరాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను స్థానికులు అభినందించారు.

## చింతకాని మండల ప్రజలకు విజ్ఞప్తి. ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పందిళ్ళపల్లి

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** ది 13-04-2026న మనకు ప్రక్కన ఉన్న పందిళ్ళపల్లి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ాదీ× పందిల్లపల్లి శాఖ ఏర్పాటు చేయడం జరిగింది.
కావున ప్రజలందరూ ఖమ్మం లేదా ఇతర ప్రాంతాలలో మీకు ఎస్బిఐ ఎకౌంటు కలిగిన ఎడల ఆ యొక్క ఎకౌంటును 65411 పందిళ్ళపల్లి బ్రాంచ్ కి మార్పించుకోగలరు. ఎకౌంటు లేనివారు మీ యొక్క ఆధార్ కార్డు, పాన్ కార్డు, 1 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని ఎస్బిఐ బ్యాంక్ పందిల్లపల్లికి వెల్లిన యెడల మీకు ఫ్రీగా ఎకౌంట్ తీయబడును. ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము. గమనిక:- ఎస్బిఐ పందిళ్ళపల్లి శాఖ ద్వారా, గోల్డ్ లోన్ ఇవ్వబడును మరియు లాకర్ సదుపాయం కలదుబ్రాంచ్ మేనేజర్

## విగ్రహ ప్రతిష్టకి హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని నేరడ గ్రామంలో సీతారామ చంద్ర స్వామి వేణుగోపాలస్వామి వెంకటేశ్వర్ల స్వామి వాళ్ళ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసు కున్నారు ఈ కార్యక్రమంలో చింతకాని మండలం మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మండల కార్యదర్శి వెంకట రామారావు గారు మాజీ మండల రైతు కన్వీనర్ పొనుగోటి రత్నాకర్ మండల యువజన విభాగం అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ మండల నాయకులు గడ్డం శ్రీను ఆలస్యం శంకర్ చాట్ల సురేష్ ఆలస్యం మధుగారు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భగీరథ జయంతి



**జఖ న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** మహ్మదాపూర్ గ్రామంలో ఈరోజు గంగానదిని భూమి పైకి తెచ్చిన సగర భగీరథ మహర్షిని స్మరించుకుంటు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసిన వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ మరియు గ్రామ మాజీ సర్పంచ్లు జయరాములు సాగర్ , మరియు కృష్ణయ్య సాగర్ ,గ్రామ సర్పంచ్ సుగుణమ్మ రాములు , మరియు ఉప సర్పంచ్ శ్యామ్ సుందర్ గౌడ్,,మరియు మాజీ ఫూజ భాస్కర్ రెడ్డి, మరియు గ్రామ సగరనాయకులు లంకల ఆంజనేయులు,మూసిని శ్రీనివాసులు,గొబ్బూరి రవి,గొబ్బూరి పురెంధర్, దిండి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం,

- గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు



**ఏప్రిల్ 22 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ అనంతసాగర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ , హోసింగ్ ఏ ఈ రియాజద్దిన్, తో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు..

ఇట్టి కార్యక్రమంలో హోసింగ్ ఏఈ రియాజద్దియిన్, చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,అన్నం ఆంజనేయులు, స్టాలిన్ నర్సింలు బాల్ రెడ్డి, చేగుంట మండల పార్టీ ఉపధ్యక్షులు, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజేష్,,గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రతి రైతు కు ఫసల్ యోజన పథకం పైన అవగాహన కల్పించాలి.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 22.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న సంఘం గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు మీడియాతో మాట్లాడుతూ,తెలంగాణ రైతులు పండించిన పంట నష్టం జరిగినప్పుడు రైతులకు ఆర్థిక సహాయం అందించడం వ్యవసాయంలో స్థిరమైన ఆదాయాన్ని నిర్ధారించడం పసల యోజన పథకం ఉద్దేశం మనీ,

ఈ పథకం 2016 లో ప్రారంభించబడింది రైతు పండించిన పంటలు నూనెగింజలు మరియు వార్షిక వాణిజ్య ఉద్యాన పంటలకు ఈ బీమా వర్తిస్తుంది పంట రుణం పొందిన రైతులు స్వతగా సాగు చేసే రైతులు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు పసలు యోజన పథకం ప్రతి రైతుకు అర్థమయ్యే విధంగా తెలంగాణ ప్రభుత్వం చర్య తీసుకుని రైతులకు అవగాహన కల్పించి రైతులు నష్టపోకుండా ప్రతి పంట వేసిన వెంటనే ఆన్లైన్ పోర్టల్ ద్వారా పసలు యోజన పథకం కోసం దరఖాస్తు చేసుకునే విధంగా చర్య తీసుకోవాలని మీడియా ద్వారా మాట్లాడినారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే సందడి

- చిన్నారుల ప్రతిభా ప్రదర్శనకు ప్రశంసలు
- విద్య, పోషణపై ప్రత్యేక కార్యక్రమాలు

**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఏప్రిల్ 23 2026:** ఏన్కూరు మండలంలోని తూత్క లింగన్నపేట, శ్రీరామగిరి, తిమ్మారావుపేట, నూకలంపాడు గ్రామాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల ద్వారా చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్యపై గ్రామస్థులకు విస్తృత అవగాహన కల్పించారు.

తూత్క లింగన్నపేటలోని 1, 2, 4 అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ-స్కూల్ పిల్లలు ప్రతిరోజు నేర్చుకునే పాఠ్యాంశాలను--- క్లాస్ కార్డులు, కథల పుస్తకాలు, ఆటలు, పాటలు--- తల్లిదండ్రుల ముందుకు ప్రదర్శించారు. పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చదివే పిల్లలు మేధోశక్తి పెంపొందించుకుంటారని పేర్కొని వారిని అభినందించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ బక్కమ్మ, అంగన్వాడీ టీచర్లు పావని, సింధు, ఆంధ్రవాణి, ఆయా లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇక శ్రీరామగిరి, తిమ్మారావుపేట గ్రామపంచాయతీలలో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు పాల్గొని గర్భిణీ సీమంతాలు, అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు వంటి పోషకాహారం తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, ఛాపీ, హీపీ వంటి పోషక లోపాలపై అవగాహన కల్పించడంతో పాటు 'బాలామృతం ప్లస్' వినియోగంపై సమాచారం అందించారు. ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, జుజజజు డే ప్రాముఖ్యత, పేరెంట్స్ కమిటీ సమావేశాల గురించి కూడా వివరించారు.

నూకలంపాడు గ్రామంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమానికి సర్పంచ్ ఇంజం శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానికంగా లభించే చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, గుడ్లు వంటి ఆహార పదార్థాలను పిల్లలకు ప్రతిరోజూ అందిస్తే ఆరోగ్యంగా ఎదుగుతారని, చదువుల్లో చురుకుదనం పెరుగుతుందని తెలిపారు. చిన్నపిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని కూడా వివరించారు.

ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల హెడ్‌మాస్టర్లు, వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గ్రామ తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో పోషణ, ఆరోగ్యం, విద్యపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయని నిర్వాహకులు తెలిపారు.





# విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది..



- ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరేలా సకల సదుపాయాలు కల్పిస్తున్నాం.
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23,** మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి, టీటీఆర్‌జేసీ బాలికల డార్మెటరీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి ముందుగా రూ.1 కోటి అంచనా వ్యయంతో ప్రధాన బీటీ రహదారి నుండి పాఠశాల వరకు అప్రోచ్ బీటీ రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటీవలే రూ.2 కోట్లు 70 లక్షల వ్యయంతో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. పేదవారి పిల్లలు కూడా ధనికుల పిల్లలతో సమానంగా చదువుకోవాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విద్య పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అనేక నిదర్శనాలు ఉన్నాయని వివరించారు.

పేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా మంచి ఆహారం తీసుకుంటూ, మెరుగైన విద్యను అభ్యసించాలనే ఆశయంతో ప్రభుత్వం హాస్టళ్లలో ఉన్న బాలబాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తోందన్నారు. ఇంటి వద్ద తల్లులు చేసే వంటల రుచిని గుర్తు చేసేలా పోషకాహారంతో కూడిన మెనూను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి రోజూ అందించే ఆహారం విషయమై స్పష్టమైన ప్రణాళికతో హాస్టళ్లలో సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు.

ఈ ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉందని, వారు తమ కాళ్ల మీద నిలబడి దేశాన్ని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగగలరని నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరికీ చదువు ఆగిపోకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పేదవారి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.65 కోట్ల వ్యయంతో ఏ టీ సి కేంద్రాల ద్వారా వివిధ నైపుణ్యాలపై శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎలక్ట్రీషియన్, మెకానిక్ వంటి రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణల ద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

వైద్య రంగంలో కూడా పేదవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ప్రభుత్వం మీ కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ లో శాతం వంద ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ తరఫున హృదయ పూర్వకంగా అభినందించారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ , ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. పినపాక నియోజకవర్గంలో కూడా ఈ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గిరిజన అభివృద్ధి కోసం అదనంగా 1000 ఇళ్లు మంజూరు చేసి, నియోజకవర్గంలోని 380 గ్రామాలకు సుమారు 4500 ఇళ్లు ఆమోదించామని వివరించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని, "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూలి , ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డైట్ ఛార్జీలు పెంచి పోషకాహారం అందిస్తున్నదన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించ బడుతున్నాయని, ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్లాసులు నిర్వహించి విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో శిక్షణ అందించనున్నామని తెలిపారు. పేరెంట్స్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన పెంచుతూ, విద్యార్థుల డ్రాప్‌ఔట్ రేటును తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం 584 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. 16 గదులతో నిర్మించిన కొత్త డార్మెటరీ ద్వారా సుమారు 600 మందికి వసతి కల్పించగల సామర్థ్యం ఏర్పడిందన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉందని, ఐఐటీ తదితర ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గిరిజన గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం రూ.53 కోట్లు మంజూరు చేయగా, భద్రాచలం ఐటీడీఏకు రూ.6 కోట్లు, ఈ పాఠశాలకు రూ.25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన పాఠశాలల్లో కూడా డిజిటల్ తరగతులు నిర్వహించేలా తగిన సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ని కోరారు.

ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పూనెం రమేష్,పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఘన నివాళి

- సగరుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**(సీ కే న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
వనపర్తి జిల్లాలో భగీరథ మహర్షి ఆదర్శప్రాయుడని, ఆయన పట్టుదల, క్రమశిక్షణ నేటి తరానికి మార్గదర్శకమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.


బుధవారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలిసి వనపర్తి పట్టణంలోని భగీరథ చౌరస్తా మరియు జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న భగీరథ మహర్షి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భగీరథుడు గంగను భువికి తీసుకువచ్చిన మహాముని అని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అపర భగీరథుడైన మహర్షిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు.

అదేవిధంగా సగరుల సమస్యలను పరిష్కరించడానికి, వారి సంక్షేమానికి త్వరలోనే సీఎం అనుమతితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సగరుల సమస్యలు తీర్చడానికి పూర్తిగా సహకరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలోమార్కెట్ యార్డ్ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధు గౌడ్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘము ఉప అధ్యక్షులుగా పొన్న గణేష్ బాబు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 23,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసీకి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘము ఉప అధ్యక్షులు గా పొన్న గణేష్ బాబు నియమించారు. భద్రాచలం లోని పద్మశాలి సంఘము యొక్క భవన్ లో మాజీ ఆల్ ఇండియా యూత్ ప్రెసిడెంట్ గుండేటి శ్రీధర్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ కొత్తగూడెం ఈ సి మెంబర్ సామంతుల నరేష్ తదితురుల సమక్షంలో గణేష్ బాబుకి పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘము ఉప అధ్యక్షులు గా పదవి ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పద్మశాలీలను ఐక్యంగా ముందుకు తీసుకువెళ్తానని నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘము ఉప అధ్యక్షులు గా పొన్న.గణేష్ బాబు.

